# చిత్రకారుడి చిత్రచిత్రం

## జ్యేష్ఠ

నా కథలు అచ్చువేసే పత్రికతాలూకు ఆఫీసుగది. అదే మొదటిసారి చూడటం ఏమో తమాషాగా వుంది. హాలీవుడ్‌వాళ్ళు ఏ డికెన్సు నవలో సినిమా తీస్తే వేరేసెట్ కట్టుకోనక్కర్లేదు—ఇలాంటి గదిలోనే తీయువచ్చు. ఎడిటర్ టేబుల్ పైన ఫాన్ తిరుగుతోంది కిరకిరా. నేను ఆని వేపు ఆశ్చర్యంగా చూస్తుంటే ఆయున మోహనంగా ఇకిలించి, నాఎత్తు ఆరడుగులలోపేగా అంచేత తగలదు. తలకి' అని భరోసా ఇచ్చాడు. నేను నవ్వాను. ఎడిటర్ ఇచ్చిన కాఫీ తాగడంమొదలెట్టాను.

ఇంతలో కొంచెం బొద్దుగా, చాలా ఠీవాగా ఉన్న ఓపాతికేళ్ళ కళ్ళజోడు అబ్బాయి వచ్చి అందరికీ గ్రీటింగ్సు చెప్పేసి (నాకుచెప్పలేదు.) పక్కనే ఉన్న సబ్‌ఎడిటర్ రాంబాబు టేబులుమీద ఆనుకుని నిలుచుని ఆయున్తో మాట్లాడేశాడు. ఇద్దరూ చిన్న పిల్లలు పెద్దవాళ్ళకి తోకరా ఇచ్చేటపుడు మాట్లాడేలాంటి సన్నని బాణిలో మాట్లాడుతున్నారు.ఎడిటర్ నాకుకన్నుకొట్టాడు అందుకే నాకు ఎడిటర్లంటే అంతఇష్టం. వాళ్ళ గింటపరిచయుం ఉంటేచాలు ఏ రచయితకైనా కన్ను కొడతారు. వాళ్ళ హృదయుం అలాంటిది.

ఆయున అంతటితోఆగక కళ్ళజోడు ఆయున్ని చూపించి మొన్న మీా 'తొలిప్రేమ'కి బొమ్మ వేసినది ఆయునే అన్నాడు. 'ఆఁ!!!' అన్నాను. నా ఆశ్చర్యానికి అంతులేదు అయునా 'పాబ్లో' గారు అనేశాను. తమాషాగా వుందే—తమాషాగా ఉందే' అని పదేపదే అనుకోసాగాను.

'పాబ్లో' బ్రహ్మాండమైన ఆర్టిస్టు. పత్రికలు చదివేవాళ్ళందరికీ ఆయున బొమ్మలంటే ప్రాణం. అలాంటి వాళ్ళనే జీనియస్'అంటారు. మిగతా దేశాల్లో—జీనియస్ ఇంగ్లీషుమాట కనక మనం తెలుగు భాషని పరాయుమాటల్తో పాడు చేయుడం యిష్టంలేక ఎంతగొప్పవాణ్ణి జీనియస్' అనం. అందుకే చిన్న పిల్లలూ, అమాయుకులూ, తెలుగులో కళారంగంలో పెద్దవాళ్ళు లేరని బెంగెట్టుకుని తృప్తిపడుతన్నారు కాని పాబ్లో బొమ్మలూ అందరికీ ఇష్టమే. కాలేజీ కుర్రాళ్ళ ప్రేమించిన అమ్మాయిల్ని 'పాబ్లో గీసిన బొమ్మ' అని పిలవడం, దాంతో ఆ అమ్మాయిలూ పొంగిపోయి అంతదాకా ఈసడించిన అబ్బాయిల్ని గుండెల్లోదాచుకోడం జరిగాయి.

పాబ్లో అంటే నాకూ ఇష్టమే. అతన్ని నేను తలవని రోజు లేదు. నా కథకి అతను బొమ్మ వేశాడోసారి.అప్పుడు కొంకరటింకర ఇంగ్లీషులో అతనికి ఓ ఉత్తరం కూడా రాశాను. అంతకు మించి మాకు పరిచయుంలేదు.

ఎదురుగా కూచుని పాబ్లో నావేపు తిరిగినప్పుడల్లా హుషారుగా ఇకిలించడం మొదలుపెట్టాను. ఆయున రంగు చామనచాయుకు ఓపాలు తక్కువ అంచేత ఒకవేళ ఆయున నా వింత ప్రవర్తనను చూసి తెల్లబోయునా, నాకు ఆ సంగతి తెలియులేదు. ఆయున్ని సంతోషంగా చూస్తూ ఉండిపోయూను. పాబ్లో గీసే బొమ్మల్లో మగాళ్ళ నిటారుగా , ఉషారుగా, హాలీవుడ్ 'గిటార్' హీరోల్లా ఉంటారు. అంచేత పాబ్లోని కూడా అలాగే వూహించుకునేవాణ్ణి. ఆయున అలా లేడు. అయునా బాగానే ఉన్నాడు.

చివరికి ఆఫీసుమూసే వేళయుంది. సారంగంలో రైలు చప్పుడులా ప్రింటింగ్‌ప్రెస్ హోరు చేస్తోంది. సూర్యుడి వాలు కిరణాలు కిటికీలమీద తళుకుమంటున్నాయి. సబ్ ఎడిటర్ రాంబాబుకి అప్పుడు గుర్తొచ్చింది. నన్ను పాబ్లోకి చూపించి ' ఈ అబ్బాయి ఎవరో తెలుసా' అన్నాడు.పాబ్లో నా వేపు తమాషాగా చూసి ఏమో ఇందాకట్నుంచీ నన్నుచూసి ఇకి—స్మైల్ చేస్తున్నాడు. ఏక్టరా? అన్నాడు రాంబాబు. 'కాదు. జ్యేష్ఠ' అన్నాడు.

పాబ్లో 'గ్లాడ్ టు మీట్ యూ' అనలేదు. కాని నన్ను చూసి సంతోషిస్తున్నాడని తెలుస్తూనే ఉంది. నాకూ హాయుగా ఉంది.

అందరం వీధిలో కొచ్చాం. పత్రిక ఆఫీసుకు కెదురుగా ఓ కిల్లీషాపు వుంది. ఎడిటర్ నళినీ మోహన్ మమ్మల్ని అక్కడికి తీసుకెళ్ళి సిగరెట్లు కొన్నాడు. ఏవో తెల్లటి బిస్కట్లుకొని 'ఇవి చాలా మజాగా ఉంటాయి. తినండి' అని ఇచ్చాడు. అన్నీ కొని డబ్బులివ్వనే లేదు ఆయునకి. అక్కడ ఖాతా వుంది. ఆ ఇరుకు వీధిలో నడుస్తుంటే వాళ్ళతో కలిసి—గాలిలో తేలిపోతున్నట్లుంది.

'పాబ్లో' నా ప్రక్కనే నడుస్తూ 'మీారు ఈ వూరుకు కొత్త కదూ' అన్నాడు. 'ఉఁ' అన్నాను. అయుతే ఫరవాలేదు. అని సంబరపడ్డాడు. ఏమిటన్నట్లు చూశాను. నా ఆశ్చర్యాన్ని గుర్తించి ఏం లేదు మీాకు వూరు చూపించవచ్చుని. అలాంటప్పుడు నేనూ నవ్వేను.

వెళ్ళివెళ్ళి 'బుహారీ'లో టెర్రేస్‌మీాద కూర్చుని అయుదున్నర బిల్లుచేశాం. 'పాబ్లో' తినడంలో చూపిన నేర్పుబిల్లు లెక్కోడంలో కూడా ప్రదర్శించారు.

మంచి ఇంగ్లీషుపాట వినిపిస్తోంది. ఆ సంజె వెలుగులో,పచ్చనీతల్లో మొక్కల్లో బినంలో కళకళ్లాడుతోంది బుహారీ. రాంబాబు అంటున్నాడు సినిమా కెళ్దామా అని. నళినీ మోహన్ తను రానన్నాడు. నలుగురం లేచి మెట్లుదిగి వీధిలో కొచ్చాం. ఇంతలో బస్‌కన్పిస్తే అటుపరుగెత్తాడు నళినీ మోహన్ రేపు కలుద్దాం అంటూ. మోహన్ మంచి కవి. పైగా తమాషా పోజులో కథలు రాస్తాడు. చాలామంచి ఎడిటర్. బస్‌ఎక్కుతుంటే అతని కాళ్ళకిఒకటే చెప్పు ఉండడం కనుపించింది. రెండోది హోటల్లోమరిచి పోయూడు.'అన్నాడు రాంబాబు. 'కాదు రెండోది అతనికాలినేఉంది. మొదటిదే అతను హోటల్లో మరిచి పోయాడు. అన్నాడు పాబ్లో. దాంతో ఇద్దరూ తీవ్రంగా



వాదించుకున్నారు. ఆ వాదన వేడిలో రెండుబస్‌ల దాట పెట్టుకున్నాం.

అప్పుడు పాబ్లోకి ఐడియా వచ్చింది. 'మీరు ఎక్కడదిగారు' అన్నాడు పాబ్లో. 'లక్ష్మీ విలాస్ అని ఓ రాతి పరుపులహోటల్ వుందిలెండి అక్కడ' అన్నాను. 'అయితే మీరు మా యింట్లో ఉంటారు ఈ రాత్రి నుంచి' అన్నాడు..

పాబ్లో నేనూ నా పెట్టెబేడాకోసం వెళ్లాం రాంబాబు ఇంకెటో వెళ్తానన్నాడు.

బస్‌లో పాబ్లోడూరికె నవ్విస్తాడు కన్నా. నేనూ చాలా స్పృష్టగామాట్లాడేను. తరవాత దెబ్బలాడుకున్నాం. ఓ పాటి తెలుగు సినిమా చూస్తుంటే ఐదు నిమిషాల్లో తలనొప్పి వస్తుందని నేనుకాదు మూడు నిమిషాల్లోనే అని అతనూ చాలా తీవ్రంగ వాదించుకున్నాం.

అలా సరదాగా ఆడుతూ పాడుతూ మేం పాబ్లో ఇంట్లోకి మార్చేశాను. తొమ్మిదింటికి కాబోలు రాంబాబు వచ్చాడు. పాబ్లో, రాంబాబు పదేళ్ల స్నేహితులయ్యారట. ఇప్పుడూ వాళ్ళ ఎడ్లజంటలాగానే ఉంటారు.

రేడియో ట్యూన్ చేసి తనస్టూడియోలోకి వెళ్ళిపోయాడు పాబ్లో. రాంబాబు అక్కడున్న పరుపుమీద వెల్లకిలా పడుకుని 'టైమ్స్' చదువుతున్నాడు. నేను అక్కడో ఆల్బం ఉంటే అది తిరగేస్తూ ఆలోచిస్తున్నాను. నాకు ఇంకాతమాషాగానే ఉంది. పాబ్లో గురించి. అతను బొమ్మ గీస్తుంటే చూశాను. అంతసేపూ నాతో సీరియస్‌గా 'హైనీజేవ్స్' గురించి మాట్లాడేడు అతను. అతను గీసిన బొమ్మలుకూడా నిర్లక్ష్యంగా గీసినట్లు కనిపిస్తాయి. కాని చూడగా చూడగా వాటిలో శక్తి సాక్షాత్కరిస్తుంది. ప్రతీ గీతా ప్రాణం పోసుకుని నాగుపాములా కనిపిస్తుంది. నవ్వేమనిషిబొమ్మని తదేక దృష్టితో చూశానో సారి. ఓ క్షణంలో సగం సేపు—హటాత్తుగా—ఆ బొమ్మ నిజంగా నవ్విన భ్రాంతి కలిగింది. జెంగి పోయాను. మంత్రిస్తాడనిపిస్తుంది మనల్ని. ఏమిటి పాబ్లో కిటుకు? ఇంతకళాదృష్టి శక్తి ఎలా పట్టు బడ్డాయి అతనికి. మళ్ళీ చాలా మామూలుగా కనిపిస్తాడు పైకి.

రేడియో వాల్యూం తగ్గించి సన్నగా"రాంబాబు గారూ" అన్నాను. రాంబాబు మబ్బుల్లోంచి బయట పడ్డ చంద్రుడిలా నవ్వి 'ఊఁ' అన్నాడు.

'పాబ్లో ఇంతగా — ఎలా వేస్తాడండీ బొమ్మలు?'

' అదె నాకూ తెలీదండి అడుగుతానుండండి' అని పాబ్లోని పిలిచాడు. (పాబ్లోఅసలుపేరు) నారాయణరవ్. ఒక్కసారి ఇటు రావోయ్‌అని. పాబ్లో తమాషాగా అజంతా బొమ్మలా నిలుచుంటాడు. కళ్ళజోడు తీసిఅద్దాలుతుడుస్తూ చిరునవ్వు నవ్వాడు. రాంబాబు ఎక్స్‌ప్లెయిన్ చేశాడు నువ్వు బొమ్మలు ఎలా అంతబాగా గీస్తావో ఆకిటుకేమిటో చెప్పమంటున్నారాయన. అంతే కదండీ! అన్నాడు నన్ను చూసి. తలఊపిండాను.

పాబ్లోపైకి చూస్తూ గర్వంగా మందహాసం చేశాడు. డబ్బాలోంచి ఓ సిగరెట్‌తీసి వెలిగించాడు రాంబాబుకి ఒకటి ఇచ్చి నాక్కూడా ఇస్తాడని ఆశగా చూశాకాని లాభంలేకపోయింది. అయినా నేను నిరాశ పడలేదు. 'పాబ్లోఅంతటి మహా ద్రష్ట కుంచె వెనుక దాగిన రహస్యం తెలియబోతోందని నాకు భలే సరదాగాఉంది.

గొప్ప హాస్య రచయిత కావటాన ఎప్పుడూ సీరియస్‌గా ఉండే రాంబాబు ఇప్పుడు కొంటెగా నీ చిన్నప్పుడు ఉగ్గులో ఇండియన్ ఇంక్ రంగరించిపోశారట. కదుటోయ్' అన్నాడు, కాదని గటి గా బుర్రటకాయించాడు పాబ్లో. నా వస్ప్రెస్సు ఇంకాస్త శృతిమించనిచ్చి 'ఆర్టిస్ట్‌గా నాకు పేరు రావటానికి నా సిగరెట్ అలవాటే కారణం. బొమ్మ వేసేముందు ఇది కాగానే ఒకటి కాలుస్తా అనుకుంటాను. గీస్తున్నంతసేపూ కాల్చబోయే సిగరెట్‌తాలూకు మధురోహలు నన్ను ఉద్రేకపరుస్తాయి. బొమ్మ చకచకా సాగిపోతుంది.' అన్నాడు గంభీరంగా. రాంబాబు, తరువాత పాబ్లో ఇద్దరూ వంతులు వేసుకు నవ్వారు.నన్ను వేళాకోళం చేస్తున్నారనుకొని సిగ్గుతో క్రుంగిపోయాను.

మహాకవి, గాయకుడు, తత్వవేత్త అయిన భవానంద స్వామితో ఈ సంగతి చెప్పాను. అవును పాబ్లో చెప్పింది రైటే అన్నారాయన.


# వారియర్ చ్యవనప్రాశ

క్షయ, బలహీనపరచు వ్యాధులు, ఉబ్బసం, గొంతు రొమ్ము జబ్బులు, గుండె జబ్బులు కీళ్ల వాతం, దాహం మూత్రాశయ సంబంధమైన వ్యాధులు, తదితర అనేక వ్యాధులకు దివ్యౌషధమని ఆయుర్వేదములో చెప్పబడిన అమోఘమైన టానిక్. ఇది ఆయుర్దాయమును పెంచి, మెదడు తదితర ఇంద్రియములు సక్రమంగా పనిచేసేట్టు తోడ్పడును.

ధర ఎల్. బి. రు. 4—50 న. పై. ½ ఎల్. బి. ధర రు. 2—50 న. పై. జాబులు యింగ్లీషులో గాని, తమిళంలోగాని వ్రాయవలెను.

ఆర్యవైద్యన్ కే. యస్. వారియర్స్,
అష్టాంగ ఆయుర్వేదశాల,
తిరుచిరాపల్లి - 2.